GOVERNMENT COLLEGE
An Autonomous Institution Since 2000 :: RAJAHMUNDRY, ANDHRA PRADESH, INDIA
ESTD - 1853
First Government College in India
ACCREDITED WITH GRADE A+ NAAC
III Cycle
3.38/4.00 CGPA in RAF-2017

# నేను మీకు తెలుసా?

## A Unique Awareness Campaign

పేద, ధనిక, కుల, మత, ప్రాంత, వర్గాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పలు ఉచిత సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అత్యవసర సమయాల్లో ప్రజలు పైసా ఖర్చు లేకుండా ఆయా శాఖలకు సంబంధించిన టోల్‌ఫ్రీ నంబర్లకు ఫోన్ చేస్తే సమస్య ఇట్టే పరిష్కారమవుతుంది. వీటిపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేందుకు వే ఫౌండేషన్ ఆయా శాఖలకు సంబంధించిన టోల్‌ఫ్రీ నంబర్లతో సంబందిత శాఖల అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తూ ఈ అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయదలిచారు. వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఈ టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్లను, సేవలను సామాన్యులకు అందుబాటులోకి తీసుకురావాలన్నదే మా వే ఫౌండేషన్ ముఖ్యోద్దేశం.

DIAL 100

### 100 (పోలీసు సేవలు)

ఏ సమయంలోనైనా సరే ఎటువంటి అత్యవసర పరిస్థితుల్లో ఉన్నా సాయం పొందేందుకు ప్రజలు ఈ నంబర్‌కు ఫోన్ చేయొచ్చు. అలాగే అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేసేందుకు, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతున్నప్పుడు కూడా దీనిని ఉపయోగించవచ్చు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ప్రత్యేక విభాగం పర్యవేక్షణలో ఈ టోల్‌ఫ్రీ నంబర్ 24 గంటలూ పని చేస్తుంది.

CALL 108

### 108 (ప్రభుత్వ అంబులెన్స్)

అత్యవసర అనారోగ్య సమస్యలు తలెత్తిన వారు, ప్రమాదాలకు గురై, గాయపడిన వారు 108కు ఫోన్ చేయవచ్చు. కాల్ సెంటర్ నుంచి సమీపంలోని 108 వాహన సిబ్బందికి సమాచారం వస్తుంది. వారు వీలైనంత త్వరగా అక్కడకు వెళ్లి, ఆపదలో ఉన్నవారికి ప్రథమ చికిత్స చేసి, వారిని సమీపంలోని ఆస్పత్రికి తరలిస్తారు

CALL 104

### 104 (వైద్యం, ఆరోగ్యం)

ఆస్పత్రులకు దూరంగా ఉన్న గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి, వైద్యసేవలు అందించేందుకు 104 వాహనం ఉపయోగపడుతుంది. ఈ సేవలు పొందాలనుకునే వారు ఈ నంబర్‌కు ఫోన్ చేయవచ్చు. ఈ వాహనంలోని సిబ్బంది ఒక స్థాయి అనారోగ్య సమస్యలకు సంబంధిత టెస్టింగ్, ల్యాబ్‌లో పరీక్షలు చేసి, అవసరమైన మందులు ఉచితంగా అందిస్తారు.

**112,181(దిశ)**

లైంగిక వేధింపులకు గురవుతున్నా, విపత్కర పరిస్థితుల్లో చిక్కుకున్నా తమను కాపాడుకొనేందుకు బాలికలు, యువతులు, మహిళలు ఈ నంబర్లకు ఫోన్ చేయొచ్చు. ఆపదలో ఉన్న మహిళలు 112 లేదా 181 నంబర్లకు ఫోన్ చేస్తే కంట్రోల్ రూము నుంచి వారు ఫోన్ చేసిన ప్రదేశాన్ని గుర్తించి, సమీపంలోని స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తారు. అప్రమత్తమైన ఆ పోలీసు అధికారులు తక్షణమే ఆ ప్రాంతానికి చేరుకొని రక్షణ చర్యలు చేపడతారు.

**101(అగ్నిమాపక కేంద్రం)**

ప్రకృతి వైపరీత్యాలు, అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు సాయం కోసం ఈ నంబర్‌కు ఫోన్ చేయాలి. సంఘటన స్థలానికి సమీపంలో ఉన్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అక్కడకు హుటాహుటిన చేరుకుని, ప్రమాదాన్ని నివారిస్తారు. లేదా ప్రమాద స్థాయిని తగ్గిస్తారు.

**1098(చైల్డ్ హెల్ప్‌లైన్)**

ఎలాంటి ఆదరణ, రక్షణ లేని బాలలను ఆదుకొనేందుకు, బాలలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసినా, బాల కార్మికులు తారసపడినా ఈ నంబర్‌కు తెలియజేయవచ్చు.

**139 (రైల్వే హెల్ప్‌లైన్)** ప్రయాణికులు ఈ నంబరుకు డయల్ చేసి రైల్వే ప్రయాణానికి సంబంధించిన ఏ ఫిర్యాదునైనా తెలియజేయవచ్చు. ఈ నూతన హెల్ప్‌లైన్ (Railways helpline number) వినియోగంలోకి రావడంతో మిగిలిన హెల్ప్ లైన్ నంబర్లు ఇక పనిచేయవని రైల్వేశాఖ తెలిపింది. ఈ నంబర్‌కు ఫిర్యాదు చేయడానికి లేదా విచారణ వివరాలను తెలుసుకోవడానికి స్మార్ట్‌ఫోనే అవసరం లేదు. One Rail One Helpline139 హ్యాష్ ట్యాగ్‌తో ప్రత్యేకంగా సోషల్ మీడియా క్యాంపెయిన్‌ను సైతం రైల్వే అధికారులు చేపట్టారు. 139 నంబర్‌పై (Railway Enquiry-139) ప్రజలకు అవగాహన కల్పించడానికి ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ను విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ హెల్ప్‌లైన్ నంబర్ మొత్తం 12 ప్రాంతీయ భాషల్లో అందు బాటులో ఉంటుంది. ప్రయాణ సమయంలో ఎదురయ్యే సమస్యలు ఎలాంటివైనా తమ వివరాలను తెలియజేస్తూ.. 139 నంబర్‌కు ఫోన్ చేయవచ్చు లేదా ఎస్ఎంఎస్‌ను పంపించవచ్చు.

**1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్)** డిజిటల్ లావాదేవీల యుగం పెరుగుతున్న క్రమంలో దేశంలో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయి. సైబర్ నేరస్థులు రోజుకో మార్గంలో ఆన్‌లైన్ మోసాలకు పాల్పడుతూ ఉన్నారు. హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ జారీ చేసిన 1930 హెల్ప్‌లైన్ నెంబర్‌కు కాల్ చేయడం ద్వారా సైబర్ క్రైమ్ బాధితులు ఫిర్యాదు చేయవచ్చు. సైబర్ క్రైమ్ కేసుల సంఖ్య పెరుగుతుండగా క్రైమ్ బారిన పడిన వెంటనే 24 గం॥ల లోపు అనగా గోల్డెన్ టైమ్‌లో బాధితులకు న్యాయం జరిగే అవకాశాలు మెండుగా వున్నాయి. ఎక్కడికీ వెళ్ళవలసిన అవసరం లేకుండా ఇంటి దగ్గర నుండే మీ కాంప్లైంట్‌ను ఆన్‌లైన్‌లోనే నమోదు చేయబడచ్చును.

**తక్షణమే ఫిర్యాదు చేయవచ్చు:**

దేశంలో డిజిటల్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ ట్రెండ్ వేగంగా పెరిగిందని, సైబర్ క్రైమ్‌లకు సంబంధించిన సంఘటనలు కూడా ప్రతిరోజూ పెరుగుతూ ఉన్నాయని అన్నారు. మాకు ఇలాంటివి జరిగినప్పుడల్లా, సమాచారం లేకపోవడం వల్ల మోసాలు పెరిగిపోతున్నాయని, అటువంటి పరిస్థితిలో, కొన్ని పద్ధతుల ద్వారా, ప్రజలు తమ ఫిర్యాదును నిమిషాల్లో నమోదు చేయవచ్చని చెబుతున్నారు. ఇందుకోసం ముందుగా దరఖాస్తుదారులు సైబర్ పోర్టల్‌లో తమ ఫిర్యాదును నమోదు చేసుకోవచ్చు. దీని కోసం అధికారిక పోర్టల్ (https://cybercrime.gov.in/) కు కూడా వెళ్లవచ్చు.

# నేను మీకు తెలుసా?

## A UNIQUE AWARENESS CAMPAIGN

Organizing by

# WEC

# GCARJY